సంపుటి :02 సంచిక :90 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 20 ,మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 33

## పునీతులై... నీరాజనాలు


- భక్తుల తాకిడితో కిక్కిరిసిన త్రివేణి సంగమం
- వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- దర్శనానికి రెండు క్యూ లైన్లలో భక్తులకు అనుమతి



– వివరాలు 2వ పేజీలో ..

## నిఘా నీడలో కాళేశ్వరం

- సాంకేతికత సాయంతో నిరంతర నిఘా
- కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ



> 05

## పెళ్లింట్లో తీవ్ర విషాదం

- విద్యుత్ షాక్ తో నవ వరుడు మృతి
- వధువుకు తీవ్ర అస్వస్థత
- ఆస్పత్రికి తరలింపు
- మహబూబాబాద్ జిల్లాలో ఘటన

04




## అద్భుత నిర్మాణం కోటగుళ్లు

- శిల్ప సంపద భావితరాలకు అందించాలి
- తెలంగాణ స్టేట్ ఎస్ఐబీ డైరెక్టర్ తరుణ్ జోషి
- స్వామివారికి ప్రత్యేక పూజలు



3లో..



సివిల్ తగాదాల్లో తలదూర్చవద్దని పోలీస్ అధికారులకు పదేపదే ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రధానంగా భూ వివాదాల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేస్తున్నారు. అయినా కొంతమంది పోలీసు అధికారులు బరితెగిస్తున్నారు. తమ శాఖ ఉన్నతాధికారుల హెచ్చరికలను పెడచెవిన పెడుతున్నారు. అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కాసులకు కక్కుర్తి పడి అడ్డదారులు తొక్కుతున్నారు. నవ్వి పోదురు గాక నాకేంటి.. అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. తాజాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో ఇదే జరిగింది. పిటిషన్ అందగానే ఏమి ఆలోచించకుండా చనిపోయిన వ్యక్తిపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించిన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి భూ కబ్జా చేశాడని ఎఫ్ఐఆర్ లో ఏ వన్ గా పేర్కొని తన రూటే సెప'రేట్' అనిపించుకున్నాడు. విచారణలో నిర్ధారణ కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నంపై సస్పెన్షన్ వేటు వేశారు. భూ వివాదం కేసులో ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సస్పెన్షన్ కావటం సంచలనం కలిగించింది. — అక్షరదర్బార్, వరంగల్

- కాసుల కోసం కక్కుర్తి
- భూ వివాదంలో జోక్యం
- చనిపోయిన వ్యక్తిపై కేసు
- నిందితులకు సహకారం

2 లో

- ఉన్నతాధికారుల విచారణలో నిర్ధారణ
- మిల్స్ కాలనీ పీఎస్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సస్పెన్షన్
- గతంలో కూడా ఈ పీఎస్ లో అంతే

### ఠాణా ఆవరణలో మహిళా నిందితురాలిపై లైంగిక వేధింపులు


# బరితెగింపు

## కేసీఆర్‌కు 'కాళేశ్వరం కమిషన్' నోటీసులు

- నాటి మంత్రులు హరీశ్ రావు, ఈటలకు కూడా..
- బహిరంగ విచారణలో బిగ్ ట్విస్ట్
- వారిని విచారించే విషయమై నిన్నమొన్నటి వరకు మీమాంస
- న్యాయపరమైన చిక్కులే కారణం
- ఇంతలోనే నిర్ణయాన్ని మార్చుకున్న కమిషన్

3లో..

కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు నిగ్గు తేల్చేందుకు రాష్ట్రప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ మరో ట్విస్ట్ ఇచ్చింది. ఇప్పటికే ప్రాజెక్ట్ కుంగుబాటుపై విచారణ పూర్తయిందని, ఈ అంశంపై కమిషన్ ఇప్పటికే 400 పేజీల నివేదిక సిద్ధం చేసిందని, ఇవాళో రేపో ప్రభుత్వానికి ఆ నివేదికను అందజేస్తుందనే నిన్నమొన్నటి వరకు వార్తలు వినవచ్చాయి. ఈ అంశంలో నాటి సీఎం కేసీఆర్తో పాటు నాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్రావు, నాటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ను విచారిస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని భావించిన కమిషన్.. విచారణను మానుకునే నిర్ణయం తీసుకుందని మీడియాలో అనేక కథనాలు సైతం ప్రసారమయ్యాయి. ఇంతలోనే ఏమైందో తెలియదు గాని, కమిషన్ మంగళవారం కేసీఆర్తో పాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కూ నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరు కావాలని సూచించింది. నోటీసుల ప్రకారం జూన్ 5న కేసీఆర్, ఇదే నెల 6న హరీశ్‌రావు, 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాల్సి ఉంది.



— అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

# వ్యత్యాసంగా బాలికల నిష్పత్తి

- భవిష్యత్ తరాలకు సమస్యలు
- లింగ నిర్ధారణ పరీక్షలు నేరం
- జిల్లా కలెక్టర్ సత్యశారద



అక్షరదర్బార్, వరంగల్: జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి సంధ్యరాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై దృష్టి సారించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించుటకు కళా జత బృందాలచే అవగాహన కల్పించాలని ఆదేశించారు. పిసిపి ఎన్డీటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ సెంటర్లపై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారిపైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణలో ఉంటుందని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు పరుశురాములు మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మామునూరు ఏసీపీ తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బరితెగింపు

- కాసుల కోసం కక్కుర్తి
- భూ వివాదంలో జోక్యం
- చనిపోయిన వ్యక్తిపై కేసు
- నిందితులకు సహకారం
- ఠాణా ఆవరణలో మహిళా నిందితురాలిపై లైంగిక వేధింపులు
- విచారణలో నిర్ధారణ
- మిల్స్ కాలనీ పీఎస్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సస్పెన్షన్
- గతంలో కూడా ఈ పీఎస్ లో అంతే




## గతంలోనూ ఇక్కడ అంతే..

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒక ప్రత్యేకత కలిగిన మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో గతంలో కూడా కొందరు ఇన్ స్పెక్టర్లపై వేటు పడింది. విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడటం, నిర్లక్ష్యంగా వ్యవహరించటం వంటి కారణాలతో సదరు ఇన్ స్పెక్టర్లు శాఖ పరమైన చర్యలకు గురయ్యారు. గతంలో మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన రవి కిరణ్ ఓ భూవివాదం కేసులో సస్పెన్షన్ కు గురయ్యారు. ఆ తర్వాత ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ పై బదిలీ వేటుపడింది. ఆయన హెడ్ క్వార్టర్ కు అటాచ్ అయ్యారు. అనంతరం ఇక్కడ పనిచేసిన ఇన్ స్పెక్టర్ మల్లయ్యపైనా కూడా బదిలీ వేటపడింది. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఓ ఘటనలో ఇన్ స్పెక్టర్ మల్లయ్య హెడ్ క్వార్టర్ కు అటాచ్ అయ్యారు. తాజాగా ఇన్ స్పెక్టర్ వెంకట రత్నంపై ఓ వివాదం కేసులో సస్పెన్షన్ వేటుపడటం హాట్ టాపిక్ గా మారింది.**

అక్షరదర్బార్, వరంగల్ : సివిల్ తగాదాల్లో తలదూర్చవద్దని పోలీస్ అధికారులకు పదేపదే ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రధానంగా భూ వివాదాల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేస్తున్నారు. అయినా కొంతమంది పోలీసు అధికారులు బరితెగిస్తున్నారు. తమ శాఖ ఉన్నతాధికారుల హెచ్చరికలను పెడచెవిన పెడుతున్నారు. అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కాసులకు కక్కుర్తి పడి అడ్డదారులు తొక్కుతున్నారు. నవ్వి పోదురు గాక నాకేంటి.. అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. తాజాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో ఇదే జరిగింది. పిటిషన్ అందగానే ఏమి ఆలోచించకుండా చనిపోయిన వ్యక్తిపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించిన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి భూ కబ్జా చేశాడని ఎఫ్ఐఆర్ లో ఏ వన్ గా పేర్కొని తన రూటే సెప'రేట్' అనిపించుకున్నాడు. విచారణలో నిర్ధారణ కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నంపై సస్పెన్షన్ వేటు వేశారు. భూ వివాదం కేసులో ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సస్పెన్షన్ కావటం సంచలనం కలిగించింది.

### - ఏం జరిగిందంటే...

వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ భూమిపై రెండు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. తమకు న్యాయం చేయాలని ఓ వర్గీయులు పోలీసు స్టేషన్ ను సంప్రదించారు. అప్పటికే అవగాహన కుదుర్చుకున్న మరో వర్గం పోలీస్ స్టేషన్ లో ప్రత్యర్థులపై ఫిర్యాదు చేసింది. దీంతో ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సదరు వర్గం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులు ఎవరు?, అందులో ఎవరైనా చనిపోయారా? అనేది కూడా తెలుసుకోకుండా వెంటనే కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో సదర్ ఇన్ స్పెక్టర్ ఏ-1గా పేర్కొన్న చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితమే చనిపోయాడు. అయినా చంద్రశేఖర్ భూకబ్జా చేసినట్లు ఆయన్ను ఏ- వన్ గా పేర్కొంటూ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం కేసు నమోదు చేయడం స్థానికులను విస్మయపరిచింది. చంద్రశేఖర్ చనిపోయాడని, చనిపోయిన వ్యక్తి భూకబ్జా ఎలా చేస్తాడని, అతడు చనిపోయి సంవత్సరాలు గడిచిందని మృతుడు కుటుంబ సభ్యులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విచారణకు ఆదేశించారు. విచారణలో ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం నమోదు చేసిన భూవివాదం కేసులో ఏ-వన్ గా పేర్కొన్న చంద్రశేఖర్ గతంలోనే చనిపోయినట్లు నిర్ధారణ అయింది. ఈ మేరకు నివేదిక అనగానే అందగానే పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ వెంకటరత్నంను సస్పెన్షన్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూ భూ వివాదంలో తలదూర్చటం, చనిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం, నిందితులకు సహకరించడంతో పాటు మరో కేసులో మహిళా నిందితురాలని పోలీసు స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసినట్లు కూడా విచారణలో రుజువు కావడంతో ఇన్ స్పెక్టర్ వెంకటరత్నంను సస్పెన్షన్ చేసినట్లు సీపీ ఉత్తర్వుల్లో తెలిపారు. ఇన్ స్పెక్టర్ వెంకటరత్నం సస్పెన్షన్ పోలీసు శాఖలో కలకలం రేపింది.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్

అక్షరదర్బార్, వరంగల్: అండర్ రైల్వే జోన్ కు నీటి సరఫరా జరిగే ధర్మసాగర్ నుంచి వచ్చే ప్రధాన పైపులైనుకు టయోటా షోరూం (అమ్మవారిపేట వెళ్లు రోడ్డు) వద్ద పగలడం వల్ల ఆ పైపు లైనుకు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజుల పాటు (బుధ, గురు వారాల్లో) నీటి సరఫరా జరుగదని, ఆ ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఇన్చార్జి ఎస్ఈ శ్రీరామోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అండర్ రైల్వే జోన్ పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట, ఖిలా వరంగల్, శివనగర్, ఉర్సు, కరీమాబాద్, చింతల్, పెరుకవాడ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని, ఆయా ప్రాంతవాసులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# ఇంటెలిజెన్స్ డీజీని కలిసిన సీపీ



అక్షరదర్బార్, హనుమకొండ: కాళేశ్వరంకు వెళ్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహంకు చేరుకున్న తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై చర్చించుకున్నారు.



# పునీతులై... నీరాజనాలు

- భక్తుల తాకిడితో కిక్కిరిసిన త్రివేణి సంగమం
- వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- తాత్కాలిక బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ బస్సులు
- దర్శనానికి రెండు క్యూ లైన్లలో భక్తులకు అనుమతి
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికార యంత్రాంగం

అక్షరదర్బార్, కాళేశ్వరం: "కాళేశ్వర నివాసోవా, కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం'' అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. 6వ రోజు మంగళవారం కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పునీతులై నీరాజనాలు అర్పిస్తున్నారు. ఆరవ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచారు.

### - ఆరవ రోజు...

పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి.



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందిస్తున్న జెడ్పీ సీఈవో

## జీపీలను సందర్శించిన జెడ్పీ సీఈవో

అక్షర దర్బార్, ఆత్మకూర్: హనుమకొండ జెడ్పీ సీఈవో ఎం.విద్యాలత మంగళవారం ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామపంచాయతీలను సందర్శించారు. తిరుమలగిరిలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో కూలీలకు నీడ, మంచినీరు ఏర్పాటు చూసి సిబ్బందిని అభినందించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి ఆత్మకూరులో సెగ్రిగేషన్ షెడ్ దగ్గర దాదాపు 2000 గజాలలో ఏర్పాటు చేయబోయే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష మరియు సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌కు 'కాళేశ్వరం కమిషన్' నోటీసులు



- నాటి మంత్రులు హరీశ్రావు, ఈటలలకు కూడా..
- బహిరంగ విచారణలో బిగ్ ట్విస్ట్
- వారిని విచారించే విషయమై నిన్నమొన్నటి వరకు మీమాంస
- న్యాయపరమైన చిక్కులే కారణం
- ఇంతలోనే నిర్ణయాన్ని మార్చుకున్న కమిషన్

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు నిగ్గు తేల్చేందుకు రాష్ట్రప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ మరో ట్విస్ట్ ఇచ్చింది. ఇప్పటికే ప్రాజెక్ట్ కుంగుబాటుపై విచారణ పూర్తయిందని, ఈ అంశంపై కమిషన్ ఇప్పటికే 400 పేజీల నివేదిక సిద్ధం చేసిందని, ఇవాళో రేపో ప్రభుత్వానికి ఆ నివేదికను అందజేస్తుందనే నిన్నమొన్నటి వరకు వార్తలు వినవచ్చాయి. ఈ అంశంలో నాటి సీఎం కేసీఆర్తో పాటు నాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్రావు, నాటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ను విచారిస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని భావించిన కమిషన్.. విచారణను మానుకునే నిర్ణయం తీసుకుందని మీడియాలో అనేక కథనాలు సైతం ప్రసారమయ్యాయి. ఇంతలోనే ఏమైందో తెలియదు గాని, కమిషన్ మంగళవారం కేసీఆర్తో పాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కూ నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరు కావాలని సూచించింది. నోటీసుల ప్రకారం జూన్ 5న కేసీఆర్, ఇదే నెల 6న హరీశ్‌రావు, 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాల్సి ఉంది.

**- ఏడాదిన్నరగా విచారణ..**

2024లో ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే ప్రాజెక్ట నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, పే అండ్ అకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులందరినీ విచారించింది. వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేసింది. కమిషన్ అవసరాలను బట్టి ఇప్పటికే ఏడుసార్లు కమిషన్ గడువును పొడిగించింది. తాజా గడువు ప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ సర్కారుకు నివేదిక ఇవ్వాల్సి ఉంది. కమిషన్ ఈ నెల 21న లేదా 22న తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందనే ప్రచారం జరిగింది. కానీ.. విచారణ అంశం మరో మలుపు తీసుకుంది. మళ్లీ తాజాగా కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలల పాటు (జూలై 31) వరకు పొడిగిచింది. విచారణకు హాజరైన ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో అన్ని రకాల నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే ప్రాజెక్టు నిర్మించామని చెప్పడంతోనే కమిషన్ ఇప్పుడు కేసీఆర్తో పాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను సైతం విచారించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అయితే.. కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కొంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# అద్భుత నిర్మాణం కోటగుళ్లు

- శిల్ప సంపద భావితరాలకు అందించాలి
- తెలంగాణ స్టేట్ ఎస్ఐబీ డైరెక్టర్ తరుణ్ జోషి
- స్వామివారికి ప్రత్యేక పూజలు



అక్షరదర్బార్, గణపురం: కాకతీయులు నిర్మించిన కోట గుళ్లు ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతమని తెలంగాణ స్టేట్ ఎస్ఐబి డైరెక్టర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం ఆయన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఘన స్వాగతం పలికారు. మొదట గణపతి, నందీశ్వర గణపేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్ప సంపదని పోలిన విధంగా కోటగుళ్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని, తను వరంగల్ లో పని చేసిన సమయంలో ఎప్పుడు ఇక్కడికి రాలేదని, ఈ ఆలయంలో పూజలు జరుగుతున్న విషయం తమకు తెలియదన్నారు. మొట్టమొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని, ఇక్కడి వాతావరణం తనకెంతో నచ్చిందని అన్నారు. కాటేశ్వరాలయం, నందిమండపం, నాట్య మండపాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపారు. అనంతరం హరిత అతిథి గృహం ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను పరిశీలించారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తానని అన్నారు. ఆయన వెంట చిట్యాల సీఐ మల్లేష్, భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.



## పుష్కర ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ, కలెక్టర్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : సరస్వతీ పుష్కరాలలో భాగంగా మంగళవారం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్, ఎస్పీ కిరణ్ ఖరే సమీక్షించారు. మంగళవారం సరస్వతి ఘాట్, తాత్కాలిక బస్టాండ్, వైద్య కేంద్రాలు, త్రివేణి సంగమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సరస్వతి ఘాట్ వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలిగించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి శుభ్రతను కొనసాగించాలని డిపిఓను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ ప్రాంతంలో అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. త్రివేణి సంగమంలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన బారికేడింగ్, గజ ఈత గాళ్ళు, బోట్లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్య శాఖ అధికారి విజయ కుమార్, ఎడిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



భక్తురాలిని స్ట్రెచర్ పై తీసుకువెళ్తున్న సిబ్బంది

## 31న టీజేఎఫ్ రజతోత్సవాలను జయప్రదం చేయాలి

- టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- రజతోత్సవ సంబురాల గోడపత్రికల ఆవిష్కరణ

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను విజయవంతం చేద్దామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హనుమకొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్దామని పిలుపునిచ్చారు. టీజేఎఫ్ రజతోత్సవ సంబరాల గోడపత్రికలను హనుమకొండ అమరవీరుల కీర్తిస్తూపం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, నాయకులు పొగాకుల అశోక్, దొంతు నవీన్, పబ్బు సతీష్, ఆరెల్లి కిరణ్, తాళ్లపల్లి వెంకట్, గొల్లపల్లి వెంకటరత్నం, యూనియన్ కోశాధికారి పొగాకుల ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్లపల్లి వేణుగోపాల్, ఫోటో జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సంపెట సుధాకర్, గొట్టె వెంకన్న, వీడియో జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కునమల్ల రామచందర్, చుంచు రామరాజ్, ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగే శ్రీనివాస్, అల్లం రాజేష్ వర్మ, వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, సిరిమల్లె సదానందం, సత్యనారాయణ, రాజేందర్, కర్నాకర్, శ్రీకాంత్, సాల్మాన్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు

**కుడా ఛైర్మన్ ఇనగాల**

అక్షరదర్బార్, పరకాల: ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికూడ మండలం కౌకొండ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016, రెండవ



బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు.

## అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణకు అందాల పోటీలు అవసరమా..?

ఖజానా... ఖర్చుల పంట..!
తెలంగాణ మళ్ళీ మునిగె తంట...!!
అప్పుల ఊబిలో ఆడుతుంది ఆట!!!
అర్థం లేని ఖర్చులకు లేదు మాట!!!
తెలంగాణలో విద్య వైద్యం "మిద్య"అయినా..
అందాల వేదికా?

ఉద్యోగులకు జీతాలు రాక విలవిల. విశ్రాంతి
ఉద్యోగుల పెన్షన్లు రాక గోల గోల. అయినా
తెలంగాణలో అందాల భామలతో ఆటపాట..!!!

కాలువలు పొడి – కడుపు ఖాళీ,
కానీ మిస్‌లకు రెడ్ కార్పెట్ రెడీ!



పల్లె పరితాపం పట్టించనిదే,
పోటీ పేరుతో మాయ చేస్తే...
ప్రశ్నిస్తాం మేము, మాకది ధర్మం,
ప్రజల బాటకమే అసలైన కర్మం!

తెగిన రుది దిక్కుతోచని దారి,
ఈ సమయంలో ఇది ఎందుకీ" వేడుకా"రి?

—రాళ్ల బండి శ్రీనివాస్, 7093102333



## సబ్సిడీపై జిలుగు విత్తనాలు



అక్షర దర్బార్,శాయంపేట : సబ్సిడీపై జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున ఒక ప్రకటనలో తెలిపారు. శాయంపేట పీఏసీఎస్ ప్రగతి సింగారం లో నీ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి గంగాజమున కోరారు.

## ఆర్మీ జవాన్ సూసైడ్



అక్షర దర్బార్, వరంగల్ : జమ్మూ కశ్మీర్ లో నర్సంపేటకు చెందిన ఆర్మీ జవాను సంపంగి నాగరాజు తుపాకితో కాల్చుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సమస్యల వల్లే నాగరాజు ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువుల ఆరోపిస్తున్నారు. కాగా, నాగరాజు భౌతికకాయాన్ని ఆర్మీ అధికారులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# పెళ్లింట్లో తీవ్ర విషాదం

- విద్యుత్ షాక్ తో నవ వరుడు మృతి
- వధువుకు తీవ్ర అస్వస్థత
- ఆస్పత్రికి తరలింపు
- మహబూబాబాద్ జిల్లాలో ఘటన



అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో ఓ పెళ్లింట్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బయ్యారం మండలంలోని కోడిపుంజుల తండాలో విద్యుత్ షాక్ తో నవ వరుడు మృతి చెందగా, వధువు తీవ్ర అస్వస్థతకు గురైంది. కోడిపుంజుల తండాకు చెందిన ఇస్లావత్ నరేష్ కు విజయవాడకు చెందిన జాహ్నవితో ఈనెల 18న విజయవాడలో వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నూతన జంట వరుడి స్వగ్రామానికి చేరుకున్నారు. మంగళవారం రిసెప్షన్ జరగాల్సి ఉండగా, ఉదయం ఇంట్లోని బోరు మోటార్ కోసం విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా నరేష్ కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. జాహ్నవి కూడా తీవ్ర అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పెండ్లి వేడుక సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సావాల నడుమ మునిగి తేలారు. ఇంతలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శోబిల్లిన హనుమాన్ శోభాయాత్ర

- రామనామస్మరణతో మార్మోగిన చిట్యాల, నైన్ పాక
- పండువలా ప్రసన్నాంజనేయ స్వామి శోభాయాత్ర



అక్షర దర్బార్ చిట్యాల : హనుమాన్ స్వాములు మంగళవారం చేపట్టిన హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి, చిట్యాల రాంనగర్ కాలనీ, నైన్ పాక గ్రామాలలో పండగ వాతావరణం లో నెలకొంది. శ్రీరామనామ స్మరణతో చిట్యాల నైన్ పాక గ్రామాలు పులకరించి పోయాయి. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.

### సూర్యనాయక్ తండాలో..

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో హనుమాన్ మూలధారణ భక్తులు స్వామివారికి నగర సంకీర్తన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు గ్రామంలో రామనామం జపిస్తూ భజనలు చేస్తూ గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. అంజన్న సంకీర్తనలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో గురుస్వాములు లావుడియా మొగిలి, బానోతు రాజు, మాలోతు భాష, జరుపుల లచ్చు, జగన్, రాజు సునీల్ పాల్గొన్నారు.



# మొట్టమొదటి లాప్రోస్కోపీ సర్జరీ విజయవంతం

**భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్**

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాల్ పల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మొట్టమొదటి లాప్రోస్కోపీ సర్జన్ ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. పొరకలపల్లి గ్రామానికి చెందిన కందారపు హయగ్రీవాచారి అపెండెక్స్ తో ఇబ్బందిపడగా మంగళవారం అనస్తీషియా హెచ్ఓడీ నాగార్జున రెడ్డి, జనరల్ సర్జన్ల బృందం డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ కస్తూరి, డాక్టర్ పోరిక శ్రీకాంత్ నాయక్, డాక్టర్ కీర్తి స్వరూప్



లాప్రోస్కోపీ ద్వారా అపెండెక్స్ తొలి సర్జరీ చేసి విజయవంతంగా పూర్తి చేశారు. కార్యక్రమంలో ఓటి టెక్నికల్ అసిస్టెంట్లు భిక్షపతి గౌడ్, నవీన్ చందు, వెంకటరమణ, ముస్తాఫ్ అలీ, సునీత రాధిక, ప్రీతి, ప్రణయ, సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

- ఎండిన చెట్టు ఏళ్లుగా అక్కడే..
- ఎప్పుడు కూలుతుందోనని స్థానికుల్లో భయాందోళన

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని తాడిచర్ల గ్రామ పరిధిలో లోని హనుమాన్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ రహదారిలో ఎండిన చెట్టు బెంబేలెత్తిస్తోంది. ఎండిన చెట్టును అక్కడి నుంచి తొలగించకపోవడంతో ఎప్పుడు కూలిపోయి ఏ ప్రమా దం జరుగుతుందోనని ప్రజలు భయాందోళ నలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎండిపోయిన చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఒడితల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గట్టు రాజు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం లోని ఒడితల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా గట్టు రాజు ఎన్నికయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి ఆదేశం మేరకు ఒడితల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఒడితల ఇంచార్జ్ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, గజ్జి రవి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా : గట్టు రాజు గౌడ్ ఉపాధ్యక్షులుగా జంజర్ల మారయ్య , పరకాల కృష్ణమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా నలభీమా ప్రభాకర్ కోశాధికారిగా ఎండీ అంకుషావలికార్యవర్గ సభ్యులుగా ఎండి యాకుబ్ పాషా పాడిశెట్టి మొండయ్య సట్ల కుమార్ తెలకుంట్ల సమ్మయ్య దేవరకొండ రాజబాబు వల్లకొండ రాంరెడ్డి కంపెల్లి రాజు మాచర్ల గణపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పటిష్టతను పెంపొందించి ఔనత్యాన్ని కాపాడుతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి భగవాన్, ఎర్రబెల్లి భద్రయ్య, పట్టేమ్ శంకర్, ఒడిటెల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ఎర్రబెల్లిని విమర్శిస్తే నాలుక చీరేస్తాం

### ఝాన్సీ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల వార్నింగ్

అక్షర దర్బార్, తొర్రూరు :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై ఝాన్సీ రెడ్డి కారుకూతలు కూస్తే నాలుక చీరేస్తామని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు హెచ్చరించారు. మాజీ మంత్రి దయాకర్ రావు పై కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. దయాకర్ రావుకు రైఫిల్, ట్రిగ్గర్ నేనే అని ఝాన్సీ రెడ్డి అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటు అన్నారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని ఝాన్సీ రెడ్డి బీఆర్ఎస్ ను, దయాకర్ రావును విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే అన్ని రంగాల్లో విఫలమైందని విమర్శించారు. దయాకర్ రావు తెచ్చిన పనులు తమవిగా చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. పాలన చేతకాని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పసునూరి నవీన్, ఈదురు ఐలయ్య, మునావత్ నరసింహ, మంగళపల్లి శ్రీనివాస్, పల్లా సుందర రామిరెడ్డి, పుస్కూరు శ్రీనివాస రావు, ధరావత్ గాంధీ నాయక్, తూర్పాటి చిన్న అంజయ్య, జినుగు అనిమిరెడ్డి, పేరం రాము, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో కాళేశ్వరం

### సాంకేతికత సహాయంతో నిరంతర నిఘా

### కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరంలో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. పుష్కరాలు జరిగే ప్రధాన ప్రాంతాలతో పాటు కాళేశ్వరం వచ్చే వివిధ రహదారుల్లో, దేవాలయం, పుష్కర ఘాట్లు, పార్కింగ్ ఏరియాల్లో 220 సీసీ సీసీ కెమెరాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బిగించారు. భద్రత కోసం ఐదు డ్రోన్ కెమెరాను వాడుతున్నారు. వీటన్నింటిని కాలేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు, అక్కడి నుంచి రాష్ట్ర పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించారు. కాళేశ్వరం పీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూడు షిఫ్టులో పోలీసులు పనిచేస్తున్నారు. దీంతో పుష్కరాల్లో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు క్షణాల్లో తెలిసిపోతుంది, సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తరలి వస్తున్న భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని ఎస్పీ కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. మంగళవారం కాలేశ్వరం పోలీస్ స్టేషన్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు.

## ముందస్తుగానే 'నైరుతి' రాక

అక్షర దర్బార్, హైదరాబాద్ : నైరుతి రుతుపవనాల రాకపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని కబురు చెప్పింది. భారతదేశ వ్యవసాయ రంగానికి కీలకమైన రుతుపవనాలు వచ్చే నాలుగైదు రోజుల్లోనే కేరళకు చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. జూన్ 1 సాధారణ తేదీ కంటే చాలా ముందుగానే ఉంటుందని వెల్లడించింది. జూలై 8 నాటికి దేశ వ్యాప్తంగా విస్తరిస్తాయని పేర్కొంది. ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాపతం నమోదయ్యే చాన్స్ ఉందని తెలిపింది.

## శ్రీ రాఘవేంద్ర నగర్ ను అభివృద్ధి చేయండి

### - మీడియా సమావేశంలో కాలనీ కమిటీ నేతలు




అక్షరదర్బార్, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడవ డివిజన్ లోని పైడిపల్లి శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీని అభివృద్ధి చేయాలని కాలనీ కమిటీ నాయకులు కోరారు. కాలనీ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు మామిడిపల్లి చిరంజీవి, ఆంజనేయులు, తిరువూరు దేవిప్రసాద్, రాయబారపు రాములు, శాతరాజు నర్సింగరావు, శ్రీరామోజు మహేందర్ తదితరులు మంగళవారం హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. శ్రీ రాఘవేంద్ర నగర్ లో ఎలాంటి మౌలిక వసతులు లేవని, కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. పది రోడ్లు కలిగిన ఈ కాలనీలో కేవలం రెండో నెంబర్ రోడ్డులో మాత్రమే సీసీ రోడ్డు నిర్మాణం జరిగిందని తెలిపారు. డ్రైనేజీ లేకపోవడం వల్ల వరద నీరు రోడ్లపైకి చేరి మురికి గుంతలు ఏర్పడుతున్నాయని, తద్వారా దోమలు ఇతర కీటకాలతో కాలనీవాసులు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతం కావడం వల్ల సీసీ రోడ్డు నిర్మాణం జరగని మిగతా తొమ్మిది రోడ్లలో వాహనదారులతోపాటు పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం తమ సొంత నిధులతో, బిల్డర్ల సహకారంతో తాత్కాలికంగా రోడ్లపై మొరం పోయించి తాత్కాలిక డ్రైనేజీలు నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. కాలనీలోని శిశుమందిర్ స్థలం చుట్టూ పునాది ఏర్పాటు చేసుకోవడంతోపాటు పార్కు స్థలంలో మొరం పోయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కాలనీకి సంబంధించిన శిశుమందిర్ స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా అప్పటి మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడంతో పూర్వాపరాలు పరిశీలించి ఆ స్థలం చుట్టూ ఇనుప కంచెతో పాటు మున్సిపల్ నిధులతో గేటు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. పార్కు స్థలంలో చిన్న పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేశారని, అయినా కొందరు కబ్జాదారులు ఆ పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీ అభివృద్ధితోపాటు సొసైటీ భూమిని పరిరక్షించాలని అధికారులతో పాటు స్థానిక నాయకులను కోరుతున్నట్లు కాలనీ కమిటీ నేతలు తెలిపారు.

## వృత్యంత్రర శిక్షణను వినియోగించుకోవాలి




అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి : పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి, కోర్సు డైరెక్టర్ లింగాల కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలం లోని జెడ్పిహెచ్ఎస్ మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ కార్యక్రమము ఐదు రోజుల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు మారుతున్న సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని, బోధనలో ఐసిటి వినియోగము ఏఐ బోధన( ఎఫ్ ఎల్ ఎన్) ( ఏ ఎక్స్ ఎల్) కార్యక్రమంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ శిక్షణకు 52 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ వంతడుపుల రఘు, మండల రిసోర్స్ పర్సన్లు రవీందర్, వేణుమాధవ్, నాగరాజు, స్వామి, రాము, రాజ్ కుమార్, చంద్రయ్య, రామకృష్ణ, ఎంఆర్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915